VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 10 ఆదివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 111



2లో

## ఇక్కడ మీకేం పని..?

తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?



రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం

రైతులంటే ఎందుకంతా చులకన..?

వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

2లో..

## రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఎవరూ బెదరరు



కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు

ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు

నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు

2లో..

## అమోయ్‌కుమార్ 'భూ' కేసుల విచారణలో కొత్త ట్విస్ట్



హైదరాబాద్: ఐఏఎస్ అమోయ్‌కుమార్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కేసుల విచారణలో కీలక మలుపు తిరిగింది. నాగారం ల్యాండ్ స్కామ్ ఈడీ పోలీసుల నుంచి సమాచారం తీసుకుంది. అమోయ్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలపై వివరాల కోసం తెలంగాణ డీజీపీకి తాజాగా ఈడీ లేఖ రాసింది. భూ అక్రమాలపై ఇప్పటి వరకు 12 ఫిర్యాదులు వచ్చాయని లేఖలో డీజీపీకి ఈడీ తెలిపింది. ఈడీ లేఖకు తెలంగాణ డీజీపీ స్పందించారు. నాగారం తో పాటు పలు కేసులకు సంబంధించిన వివరాలను ఈడీకి అందజేశారు. ఈడీకి చేరిన శంకరాహిల్స్ సొసైటీ, బాలసాయిబాబా ట్రస్ట్, నాగారం,రాయదుర్గం ల్యాండ్‌ల వివరాలిచ్చారు. పోలీసుల నుంచి వివరాలు రావడంతో ఈడీ విచారణ వేగవంతం చేయనుంది.

# ఆరు గ్యారంటీల అమలుపై మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాజపా నేతలు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ప్రధాని మోదీ కూడా మా రాష్ట్రంలో గ్యారంటీలు అమలు కావడం లేదని అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు.**

తెలంగాణలో రుణమాఫీ చేశాం..

50 వేల ఉద్యోగాలిచ్చాం

శిందే, అజిత్‌పవార్ పార్టీల నేతలొస్తే వివరాలిస్తాం

ముంబయిలో మీడియాతో సీఎం రేవంత్

మహారాష్ట్రలో భాజపాను ఓడించాలని పిలుపు



హైదరాబాద్: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాజపా నేతలు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ప్రధాని మోదీ కూడా మా రాష్ట్రంలో గ్యారంటీలు అమలు కావడం లేదని అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే తాము నిజాలు చెబుతూనే ఉంటామన్నారు. మహారాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పడానికే తాను ముంబయికి వచ్చినట్లు స్పష్టం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ నేతలతో కలిసి రేవంత్‌రెడ్డి ముంబయిలోని పీసీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. భాజపాను మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల పంట రుణాల మాఫీ చేస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు రుణమాఫీ చేశాం. ఎవరికైనా ఈ రైతుల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో రైతు రుణమాఫీ కాలేదని మోదీ 'ఎక్స్'లో చేసిన విమర్శలకు సరైన సమాధానం ఇచ్చాం. ఆ తరువాత ఆయన తన పోస్ట్‌ను తొలగించారు. పది నెలల్లోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏక్‌నాథ్ శిందే లేదా అజిత్‌పవార్ పార్టీ వారు వస్తే ఈ వివరాలన్నీ మేం ఇస్తాం. మహాలక్ష్మి పథకం కింద 49 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. వరి ధాన్యం కొనుగోలుపై క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందిస్తున్నాం. 1.04కోట్ల మంది మహిళలు గత పది నెలల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకున్నారు. ఇందుకోసం రూ.3,541 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం అందించింది. సామాజిక న్యాయం చేయడానికి తెలంగాణలో కులగణన చేపట్టాం. 2025లో కేంద్రం చేపట్టే జనగణనలో దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేశాం.

వారి చేతుల్లోకి రాష్ట్రం వెళ్లొద్దు..

దేశంలో మహారాష్ట్రలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగాయి. కేంద్రం, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్లచట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. దేశచరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. మేం చిన్నతనంలో మహారాష్ట్రలో మహాత్మా జ్యోతిబాపులే, బాలగంగాధర్ తిలక్, సావిత్రీబాయి ఫులే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపి దేశానికి ఒక దారి చూపారని చదువుకున్నాం. అంతటి ఘనత ఉన్న గడ్డపై ఏక్‌నాథ్ శిందే, అజిత్‌పవార్ వంటి నేతలున్నారని పెద్దయిన తరవాత చూస్తున్నాం. ఇలాంటి వారి చేతుల్లోకి ఈ రాష్ట్రం వెళ్లకూడదంటే భాజపాను ఓడించాలి. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు మోదీ గుజరాత్‌కు తరలించుకుపోయారు. దేశంలో మహారాష్ట్ర ఆర్థికంగా నంబర్‌వన్‌బీ జనాభా, పార్లమెంటు స్థానాల్లో రెండోస్థానంలో ఉంది. మీ పక్కనే మేం ఉన్నాం. నేను మీ సోదరుడిని. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేస్తుంది" అని రేవంత్ చెప్పారు.



## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్

ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు

మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**ముంబై:** ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## పాలన అంటే ఆషామాషీ కాదు



**గజ్వేల్:** ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు.



2లో..

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

నన్ను చంపినా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి

అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

## రేవంత్ తాటాకు చప్పళ్లకు ఎవరూ బెదరరు



**మెదక్:** రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్.. కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?



**భువనగిరి :** 25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మండలించారు.

## ఇక్కడ మీకేం పని..?

### తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు

నల్లగొండ: నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన లెక్కలు చెప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్దిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.

## డిప్యూటి సిఎంతో డిజిపి భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో డీజీపీ ద్వారకా తిరుమలరావు సమావేశమయ్యారు. రాష్ట్రంలో శాంతి, భద్రతలపై డిప్యూటీ సీఎంతో చర్చించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు, హోంమంత్రితోనూ డీజీపీ సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో ఇప్పటివరకు పోలీసు శాఖ తీసుకున్న చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు, అసభ్యకర వీడియోలు పోస్టు చేస్తూ, అసత్య ప్రచారం చేస్తున్న ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఇప్పటివరకు ఎంతమందిని అరెస్ట్ చేశారనే విషయాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏపీ పోలీసుల తీరు మార్చుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగంగానే సూచించారు. అప్పటినుంచి పోలీసుల తీరుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పవన్
కళ్యాణ్ వ్యాఖ్యలు ఓవైపు మరోవైపు సీఎం చంద్రబాబు సైతం తప్పుచేసేవారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించిన నేపథ్యంలో పోలీసు శాఖ సీరియస్ యాక్షన్ స్టార్ట్ చేసింది. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడంతో పాటు, అసత్య ప్రచారానికి పాల్పడుతూ.. కొందరిని వ్యక్తిగతంగా టా÷-గ్గ÷ట్ చేసి, వ్యక్తుల పరువు, ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్న వ్యక్తులపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌తో డీజీపీ భేటీపై ఏయే అంశాలు చర్చించారనేది ఆసక్తిగా మారింది. తన సొంత నియోజకవర్గం పిఠాపురంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా శాంతి,భద్రతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని అభిప్రాయ పడ్డారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు.

# రతన్ టాటా లేని లోటు కనిపిస్తుంది



న్యూఢిల్లీ : టాటా సంస్థల అధినేత రతన్ టాటా మృతిచెంది నెల రోజులు కావస్తున్న ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. ఓ ఆర్టికల్ రాశారు. సమాజంలోని అన్ని రంగాలు రతన్ టాటా లేని లోటును ఫీలవుతున్నాయన్నారు. సీజనల్ వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రొఫెషనల్స్ ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణం, దాతృత్వం పట్ల శ్రద్ధ ఉన్నవాళ్లు కూడా రతన్ మృతితో విషాదంలో ఉన్నట్లు రాశారు. ఈ దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా రతన్ మరణం అందర్నీ కలిచివేసిందన్నారు. యువతకు రతన్ ప్రేరణగా నిలిచారన్నారు. భారతీయ సంప్రదాయాలను ఎందరికో పరిచయం చేశారని, సమగ్రతకు.. సేవకు ఆయన కట్టుబడి ఉన్నట్లు మోదీ తెలిపారు. రతన్ నాయకత్వంలో టాటా గ్రూపు కొత్త తీరాలకు వెళ్లిందన్నారు. విశ్వాసం, గౌరవం, నమ్మకాన్ని ఆ సంస్థ పొందిందన్నారు. సాధించిన ఘనతల పట్ల ఆయన వినయంగా ఉండేవారన్నారు. మరొకరి ఆశయాలకు మద్దతు ఇవ్వడం ఆయన ఉత్తమ లక్షణమన్నారు. భారత్‌లో స్టార్టప్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో రతన్ టాటా మెంటర్‌గా వ్యవహరించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. స్టార్టప్‌లకు ఊతం ఇవ్వడం వల్ల.. ఆవిష్కరణలు, పారిశ్రామీకరణల్లో కొత్త సంస్కృతి ఏర్పడిందన్నారు. రతన్ చూపిన పాజిటివ్ సంకేతం .. రాబోయే దశాబ్దాల్లో ఇండియాను మరింత తీర్చిదిద్దుతుందని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.ప్రపంచస్థాయికి తగ్గట్లుగా బెంచ్‌మార్క్‌లను సెట్ చేయాలని భారతీయ వ్యాపారవేత్తలను రతన్ ప్రోత్సహించినట్లు ప్రధాని తన వ్యాసంలో వెల్లడించారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పించడంలో.. రతన్ విజన్.. భారత భవిష్యత్తు నాయకులకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందని ఆశించారు. బోర్డురూమ్‌లకో లేక మనుషులకు సాయం చేయడమే కాదు.. ఆయన గొప్ప జంతు ప్రేమికుడు అని కూడా తెలిపారు. రతన్ తన శునకానికి చెందిన ఫోటోను ఎప్పుడూ అప్‌డేట్ చేసేవారన్నారు. గొప్ప నాయకుడిని తన సక్సెస్‌ను బట్టి అంచనా వేయడం కాదు అని, ఆ వ్యక్తి నిస్సహాయులను ఆదుకున్న సామర్థ్యాన్ని బట్టి అంచనా వేస్తారన్నారు. అత్యంత క్లిష్ట సమయాల్లో రతన్ టాటా తనలోని దేశభక్తిని చాటారన్నారు. కోట్లాది మంది భారతీయుల ఆ దేశభక్తిని ప్రత్యక్షంగా తిలకించినట్లు చెప్పారు. ముంబై దాడుల తర్వాత తాజ్ హోటల్ రీఓపెన్ చేసిన తీరు దేశానికి మేలుకొలుపు వంటిదన్నారు. భారత్ ఐక్యంగా ఉన్నదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ప్రదర్శించినట్లు మోదీ తెలిపారు. రతన్ వ్యక్తిగతంగా తనకు ఎన్నో ఏళ్లుగా తెలుసు అని, గుజరాత్‌లో కలిసి పనిచేశామన్నారు. అక్కడ ఆయన ఎన్నో ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం స్పెయిన్ ప్రెసిడెంట్‌తో కలిసి వడోదరలో సీ-295 విమాన తయారీ కాంప్లెక్స్‌ను ఓపెన్ చేసినట్లు తెలిపారు. రతన్ టాటానే ఆ కాంప్లెక్స్ గురించి ప్లాన్ వేశారన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్ ఓపెనింగ్ సమయంలో
రతన్ లేకపోవడం శోచనీయమన్నారు.రతన్ టాటా తనకు రెగ్యులర్‌గా లేఖలు రాసేవారన్నారు. ప్రభుత్వ పాలన అయినా లేక శుభాకాంక్షల
సందేశాలైనా.. ఆయన క్రమంగా లేఖలు రాసేవారని ప్రధాని తెలిపారు. తమ సర్కారు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌కు రతన్ టాటా మంచి సపోర్టు ఇచ్చినట్లు తెలిపారు. దేశ ప్రగతిలో పరిశుభ్రత, స్వచ్ఛత, శానిటేషన్ చాలా కీలకమైనవని రతన్ నమ్మేవారన్నారు. హెల్త్‌కేర్ అంశంలోనూ ఆయన రాజీలేని పోరాటం చేశారన్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా అస్సాంలో అనేక ఆస్పత్రులను ఓపెన్ చేసినట్లు చెప్పారు. ఆరోగ్యం, క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తెవాలన్న ఆశయం రతన్‌లో ఉన్నట్లు తెలిపారు. భారత్‌ను ఉత్తమ ప్రదేశంగా తీర్చిదిద్దిన ఆయన పట్ల రాబోయే తరాలు కృతజ్ఞతతో ఉంటారన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను



**హైదరాబాద్** : నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు**

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అభివృద్ధి పేరుతో ప్రజావంచన

### పేదరిక నిర్మూలన పేరుతో ఆత్మవంచన

### పదేళ్లలో తీవ్రంగా ఆర్థిక అసమానతలు



**న్యూఢిల్లీ:** వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. పడికట్టు పదాలు బాగా అలవాటు చేసుకున్నారు. అభివృద్ధి పేరుతో నయవంచన సాగుతోంది.
గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం
చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించా ల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకో వచ్చు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలి స్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నా మంటేనే.. ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. ఇల్లు కొనుక్కోగలిగే పరిస్థితులు లేకుండా చేశారు. స్టీల్, సిమెంట ఇతర ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు వీటిపై 18శాతం జిఎస్టీ వాయింపు ఉండను ఉంది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. బ్యాంక్ వడ్డీ రేట్లు
దారుణంగా ఉన్నాయి. భూములు,
సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి.

# విద్యా బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.







**“ఆర్కిడ్స్” ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి.**

**పాఠశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం.**

**పాల్గొన్న నిపుణులు వజ్జ మహేందర్, వజ్జ నవనీత, ఆర్కె గ్రూప్ విద్యా సంస్థల సీఈఓ జైపాల్ రెడ్డి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 9:**

టీచర్లు అధునాతన విద్యా బోధన నైపుణ్యాలు పెంపొందించుకోవాలనీ, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని “ఆర్కిడ్స్” విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్కిడ్స్ పాఠశాలలో శనివారం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. అధ్యాపకులకి ఆధునిక బోధనా పద్ధతులు, పెడగోగికల్ నైపుణ్యాలు నేర్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి విద్యా, ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్‌లో పేరుగాంచిన నిపుణులు వజ్జ మహేందర్, వజ్జ నవనీత హాజరయ్యారు. అధ్యాపకులకు ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్, డిజిటల్ టూల్స్ వాడకం, ఆధునిక అంచనా పద్ధతులు, మరియు విద్యార్థులను చైతన్యపరచడం వంటి ముఖ్య అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆర్కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం అధ్యాపకులకు తమ బోధన పద్ధతులు మెరుగు పరుచుకోవాడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు. సిద్ధాంత పరమైన అంశాలతో పాటు ప్రాక్టికల్ యాప్లికేషన్లపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు. తమ పాఠశాలలోనీ అధ్యాపకులకు నిరంతర అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణ తమ ఉపాధ్యాయులు, విద్యార్థులకు మెరుగైన విద్యా అందించడానికి ఎంతో ఉపయోగ పడుతుందని, మారుతున్న విద్యా అవసరాలకు సరిచేయడానికి సన్నద్ధం చేస్తుంది” అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు ఈ శిక్షణ వల్ల తాము ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఇది ప్రేరణాత్మకంగా, జ్ఞానప్రదంగా భావిస్తున్నామని అన్నారు. కాగా, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ఆర్కిడ్స్ పాఠశాల తమ అధ్యాపకుల అభ్యాసం, అభివృద్ధిని ప్రోత్సహించడం పట్ల తమ కట్టుబాటును ప్రదర్శించింది, తద్వారా విద్యార్థులు మంచి ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె గ్రూప్ విద్యా సంస్థల సీఈఓ జైపాల్ రెడ్డి, అకడమిక్ డీన్ నవీన్ కుమార్, ఆర్కిడ్స్ పాఠశాల డైరెక్టర్ సదాశివ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జితేందర్ రెడ్డి” ఒక వీరుని చరిత్ర.

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య






**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 9:**

“జితేందర్ రెడ్డి” కేవలం సినిమా మాత్రమే కాదని, నిజమైన ఒక వీరుని చరిత్ర అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. నగరంలో ఉషామయూరి థియేటర్ లో జితేందర్ రెడ్డి సినిమా రిలీజ్ సందర్భంగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ నాయకులు తిలకించారు. ముందుగా ఎమ్మెల్యే దన్ పాల్ ముదిగంటి జితేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, ముదిగంటి జితేందర్ రెడ్డి జాతీయవాద సిద్ధాంతం కోసం, దేశం కోసం, ధర్మం కోసం, అఖండ భారత్ లక్ష్యంగా పనిచేశాడని అన్నారు. నక్సలైట్లకు ఎదురెల్లి ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు జితేందర్ రెడ్డి అని పేర్కొన్నారు.

# సమన్యాయం కోసమే సమగ్ర సర్వే.

## కాంగ్రెస్ నేత ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, నవంబర్ 9:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో ఆయన పాల్గొని స్థానిక ప్రజలకు సమగ్ర సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సర్వే తో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పదవ వార్డులో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. కుటుంబంలోని సభ్యుల వివరాల గురించి అధికారులు అడిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొంతం మంజుల మురళి, వనం శేఖర్, భాగ్యలక్ష్మి శివ, మాజీ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె బబ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.**

**రోడు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 9:**




సమాజానికి విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీ, ఉమన్ సేఫ్టీ, యాంటీ డ్రగ్స్, హెల్త్ అండ్ వెల్నెస్, సోషల్ మీడియా అనే ఆరు అంశాలపై పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం తొలిసారి అని తెలిపారు. ప్రతి 4 నిమిషాలకు ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందని, ప్రతి ఒక్కరు నియమనిబంధనలు పాటించాలన్నారు. సైబర్ నేరాలు పెట్రేగిపోతున్నాయని, వాటి పట్ల జాగ్రత్తలు పాటించాలని, డ్రగ్స్ వాడకం కూడా పెరుగుతుందని, నివారణ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ, ఈ వయసులో విద్యార్థులకు కొత్త ఆలోచనలు వస్తాయని, విద్యార్థుల మాటకు విలువ ఉంటుందని, అందుకే విద్యార్థులను అంబాసిడర్లుగా చేయాలన్న ఆలోచన ఆలోచన వచ్చిందన్నారు. ఆరు అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో ఏర్పాటు చేసే ఒక్కొక్క క్లబ్ ద్వారా విద్యార్థులందరికీ వీటి ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేశ్వర్ రావు, వివిధ కళాశాలల కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ వనం దేవిదాస్ సేవలు మరవలేనివి.

**- జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 8:**

పద్మశాలీల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన డాక్టర్ వనం దేవిదాస్ సేవలు మరవలేనివని జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు అన్నారు. డాక్టర్ దేవీదాస్ అడుగుజాడల్లో నడవాలని వారు పద్మశాలీలకు సూచించారు. జిల్లా పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వనం దేవీదాస్ జయంతిని శనివారం పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించారు. జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ దేవీదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, అధ్యక్షులు బిజ్జు దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. రాజేశ్వరి మాట్లాడుతూ, డాక్టర్ వనం దేవీదాస్ తాను జీవించి ఉన్నంత కాలం పద్మశాలీల అభివృద్ధి కోసం పరితపించే వారన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని ఆశించే వారన్నారు. పద్మశాలీలు డాక్టర్ దేవీదాస్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అవదూత దశరథం, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్, నగర సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, కార్యదర్శి ఎనగంధుల మురళీ, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రబాగ, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులకు సన్మానం.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 9:**

తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాదించిన జిల్లాకు చెందిన నేతలకు పద్మశాలి మహిళా సంఘం ఆద్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, గౌరవ సలహాదారులుగా నియమితులైన రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరిలకు సంఘం ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా హన్మాండ్లు, రాజేశ్వరిలు మాట్లాడుతూ, పద్మశాలీల ఐక్యతకు, సంక్షేమాని కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు గుడ్ల చంద్రబాగ, కార్యదర్శి అమరవిక, నాయకులు దీకొండ యాదగిరి, బిజ్జు దత్తాద్రి, అవదూత దశరథం, గుడ్ల భూమేశ్వర్, గుజ్జేటి వెంకట్ నర్సయ్య, చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటింటి సమగ్ర సర్వే.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 9:**




ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా, పక్కాగా ప్రతీ ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రామారెడ్డి మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియా కాలనీలో ఇంటింటి సమగ్ర సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమాచార సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశ్నావళి లోని ప్రతీ అంశం ప్రతీ ఒక్కరి పేరుతో పాటు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రశ్నావళి లో పేర్కొన్న అంశాలకు సంబంధించిన కోడ్ నెంబర్లు సరిగా నమోదు చేయాలనీ అన్నారు. హౌస్ లిస్టింగ్ సమయంలో ఇంటికి అతికించిన స్టిక్కర్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతీ రోజూ కనీసం 10 నుండి 15 ఇళ్ల సమాచారాన్ని సేకరించాలని ఎన్యుమరేటర్ కు సూచించారు. సూపర్వైజర్ అధికారులు సర్వే తీరును పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం

**మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర**

**బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్**

హైదరాబాద్: సీఎం రేవంత్ తీరుతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వారి లెక్క మాట్లాడారని మండిపడ్డారు. పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి మాదిరి గల్లీ రౌడీలు కూడా మాట్లాడరని చెప్పారు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని బాధతో మాట్లాడినట్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని అన్నారు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి ఉన్నారని దెప్పిపొడిచారు. మూసీ అభివృద్ధి చేయొద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా అని విమర్శించారు. మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారని విమర్శలు చేశారు. కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారని అన్నారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారని చెప్పారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదని మండిపడ్డారు. ఇరవైఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నకోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా...? అని నిలదీశారు. కోమటిరెడ్డి తెలంగాణ కోసం దొంగ దీక్ష చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి సంకర జాతి భాష మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భాష ఇది కాదని.. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఇలాగే మాట్లాడితే తాము చూస్తు ఊరుకోమని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.



# శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది.

ఒకప్పుడు అగ్ర కథానాయికలు రెండు, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేవారు. తమ వల్ల సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునేవారు. ఇప్పుడు అలాంటి అంకితభావం ఉన్న నాయికలు చాలా అరుదనే చెప్పాలి. ప్రస్తుతం కన్నడ భామ రష్మిక మందన్న సైతం అదే తరహాలో రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తూ బిజీగా ఉంది. ఆమె కథానాయికగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2' డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో రష్మిక మందన్న ఈ సినిమా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. అదే సమయంలో ఆమె సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' సినిమా షూటింగ్ సైతం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే జరుగుతున్నది. ఈ సినిమాల కోసం రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నదట రష్మిక మందన్న. 'పుష్ప' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వాలనే తపనతో పనిచేస్తున్నదట రష్మిక. వర్క్ విషయంలో ఆమె అంకితభావాన్ని చూసిన యూనిట్ సభ్యులు ఫిదా అవుతున్నారట. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో కుబేర, రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో బిజీగా ఉంది.



## మళ్లీ డాక్టరే పెళ్లిచేసుకోనున్న క్రిష్



టాలీవుడ్ దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గమ్యం సినిమాతో టాలీవుడ్‌లో మెగాఫోన్ పట్టిన క్రిష్ ఆ తర్వాత వేదం, కంచె, కొండపోలం, వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం అనుష్క శెట్టితో ఘాటి అనే సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో అనుష్క ట్రైబల్ మహిళగా కనిపించబోతుంది. 'వేదం' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడం ప్రేక్షకులలో ఆసక్తిని పెంచుతోంది. అయితే రీసెంట్‌గా ఘాటి సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేసిన క్రిష్ రెండోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రీతి చల్లాను క్రిష్ రెండో వివాహం చేసుకోబోతున్నారట. ఈ నెలలో ఎంగేజ్‌మెంట్ వచ్చే నెలలో పెళ్లి ఉండబోతున్నట్లు సమాచారం.

## శ్రీవారిని దర్శించుకున్న హీరో నిఖిల్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్ధార్థ దర్శించుకున్నారు. తన భార్య, మామ, చీరాల ఎమ్మెల్యే కొండయ్యతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం వీరికి రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా, నిఖిల్ నటించిన తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' . స్వామిరారా ఫేం సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మించారు.



## కన్నప్ప నుంచి ప్రభాస్ ఫొటో లీక్



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ ఫొటో లీక్ అయిన విషయం తెలిసిందే. శివుడి భక్తుడిగా ఈ ఫొటోలో ప్రభాస్ కనిపిస్తున్నాడు. అయితే ఈ ఫొటో లీక్ చేసిన వారిపై సీరియస్ అయ్యింది కన్నప్ప టీం. ఎవరు లీక్ చేశారో తెలుసుకునేందుకు పోలీస్ కేసు పెట్టబోతున్నట్లు ప్రెస్ నోట్‌ని విడుదల చేసింది. కన్నప్ప టీమ్ నుంచి అత్యవసర, హృదయపూర్వక విజ్ఞప్తి. ప్రియమైన ప్రభాస్ అభిమానులు మరియు అందరి కథానాయకుల అభిమానులను కోరుతున్నది ఏమనగా కన్నప్ప కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా హృదయాలను, ప్రాణాలను అర్పించాము. రెండు సంవత్సరాల నిబద్ధతతో ఈ ప్రాజెక్ట్ను పూర్తి చేయడానికి మా టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి క్షణంలో కన్నప్ప సినిమా నుంచి ఒక వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ఇమేజ్ అనధికారంగా లీక్ అయినందుకు చాలా బాధ పడుతున్నాము, చింతిస్తున్నాము. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాకుండా, ఈ ప్రాజెక్టపై నిరంతరం కృషి చేస్తున్న 2,000 మందికి పైగా %ఎఖీశ% కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ లీక్ ఎలా జరిగింది అనేది కనుగొనేందుకు మేము పోలీస్ కేసు పెట్టడం జరుగుతోంది. ఈ లీక్ అయిన ఇమేజ్ ఫుటేజ్‌ను ఎవరైనా షేర్ చేస్తూ ఉంటే, ఆ దొంగల్ని పట్టుకోమని అభిమానులందర్నీ మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

## అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు.ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళ్తున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు.

# డాక్టర్ అమృత లత గొప్ప సామాజిక వేత్త.

**విజయ్ విద్యా సంస్థను 40 ఏళ్లుగా దిగ్విజయంగా నడుపుతున్నారు.**
**చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ధనావత్ సూర్య.**
**ఘనంగా విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో.**









**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 9:**

డాక్టర్ అమృత లత కవి, రచయిత తో పాటు గొప్ప సామాజిక వేత్తని, విజయ్ విద్యా సంస్థను 40 ఏళ్లుగా దిగ్విజయంగా నడుపుతుండటం మాములు విషయం కాదని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ధనావత్ సూర్య అన్నారు. శనివారం విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ధనావత్ సూర్య తో పాటు ప్రముఖ రైటర్, గాయకుడు మిట్టపల్లి సురేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిజామాబాద్ గడ్డపై అడుగు పెట్టగానే " నా తెలంగాణ కోటి రత్నాల వీణ" పదం గుర్తొచ్చి, హృదయం ఆనందంతో పులకించి పోయిందన్నారు. టాలెంట్ షో చూస్తే విజయ విద్యాసంస్థల్లో ఒక పండగ వాతావరణంలా కనిపిస్తుందన్నారు. గత నలభై ఏండ్లుగా నడుపబడుతున్న విద్యాసంస్థ కు నన్ను అతిథి ఆహ్వానించడం అదృష్టమన్నారు. డాక్టర్ అమృతలత రచయితగా, రాజకీయ వేత్తగా వివిధ రంగాలలో ప్రవీణ్యురాలై, విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గత నలభై ఏళ్లుగా విజయవంతంగా నడుపుతూ, సమాజంలో మంచి గుర్తింపును పొందడంలో విజయ్ హై స్కూల్ మహిళా శక్తిని నిరూపించుకుంటుందన్నారు. ఆడపిల్లలని ఆదరించి వారికి ప్రోత్సహిస్తే వారి జీవితాల్లో వెలుగును నింపిన వారవుతామన్నారు. అమృతలతా అమ్మ ఒక సామాజిక వెత్తగానే కాకుండా అన్ని రకాలుగా గొప్ప మనస్తత్వం కలిగిన వారని పేర్కొన్నారు. పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని అమృతాలత జీవితంలో నిరూపితమైందని అన్నారు. ఈ సందర్భంగా టాలెంట్ షో కార్యక్రమం ద్వారా విద్యార్థుల చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. అదేవిధంగా 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన విజేతలకు ప్రతిభా పురస్కారాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభ దేవి, ప్రిన్సిపల్ విజేత,రమాదేవి, లలిత దేవి, విజయ భారతి, విజయ లక్ష్మి, మధు, అకాడమిక్ డైరెక్టర్ వసంత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## భారత్ అప్పీల్‌కు ఖతార్ కోర్టు అంగీకారం..



ఖతార్‌లో 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు మరణ శిక్ష పడిన సంగతి తెలిసిందే. వారిని రక్షించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. వారికి పడిన శిక్షను అధ్యయనం చేయాలని భారత్ చేసిన అభ్యర్థనను ఖతార్ న్యాయస్థానం అంగీకరించింది. దీంతో వారి కుటుంబీకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గుడ్ న్యూస్.. ఖతార్‌లో మరణ శిక్ష పడిన 8 మంది మాజీ నేవీ అధికారులకు శిక్ష తగ్గించేందుకు, కుదిరితే విడిపించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. వారికి విధించి శిక్షను అధ్యయనం చేయాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు ఖతార్ కోర్టు అంగీకరించింది. దీంతో వారికి విధించిన మరణ శిక్షను మార్చే అవకాశం ఉంది. ఈ 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు మరణ శిక్ష విధిస్తూ ఖతార్ న్యాయస్థానం అక్టోబర్ 26న తీర్పు వెలువరించడంతో భారత ప్రభుత్వం షాకైంది. విదేశాంగ మంత్రి బాధితుల కుటుంబాలతో మాట్లాడారు. న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని.. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దహ్రా గ్లోబల్ అనే సంస్థ తరఫున ఖతార్ నేవీకి శిక్షణ ఇచ్చేందుకు వెళ్లిన ఈ 8 మందిని గత ఏడాది దోహాలో అరెస్ట్ చేశారు. ఎందుకు అరెస్ట్ చేశారో కూడా చెప్పకుండా.. ఖతార్ అధికారులు వారిని అప్పటి నుంచి ఏకాంత నిర్బంధంలో ఉంచారు.

ఖతార్ కోర్టు మరణ శిక్ష విధించిన వారిలో నవతేజ్ సింగ్ గిల్, బీరేంద్ర కుమార్ వర్మ, సౌరభ్ వశిష్ట్ ఇంతకు ముందు ఇండియన్ నేవీలో కెప్టెన్లుగా పని చేశారు. అమిత్ నాగ్‌పాల్, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా నేవీలో కమాండర్లుగా వ్యవహరించారు. రాగేష్ సెయిలర్‌గా పని చేశారు. ఖతార్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్ చూస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఖతార్ న్యాయస్థానం ఒకేసారి 8 మంది భారత మాజీ నేవీ అధికారులకు మరణ శిక్ష విధించడంతో.. ఇరు దేశాల మధ్య సంబంధాలు సున్నితంగా మారాయి. ఖతార్‌లో 8 లక్షల మంది భారతీయులు ఉండగా.. ఆ దేశం నుంచి మనం భారీ మొత్తంలో సహజవాయువును దిగుమతి చేసుకుంటున్నాం. ఖతార్‌తో దౌత్యపరంగా చర్చలు జరిపిన భారత ప్రభుత్వం.. భారత మాజీ నేవీ అధికారులను ఏకాంత నిర్బంధం నుంచి అందర్నీ జైల్లో ఒకే వార్డులో ఉంచేందుకు ఒప్పించింది. ఇప్పుడు ఖతార్ కోర్టు కూడా శిక్ష విషయంలో భారత ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలిస్తామని చెప్పడంతో.. తమ వారికి శిక్ష తగ్గుతుందని వారి కుటుంబీకులు ఆశిస్తున్నారు.

## తన వల్లే యువకుడు చనిపోయాడనే బాధ..

**అతడి ఇంటికి వెతుక్కుంటూ వెళ్లిన శునకం**

కర్ణాటకలో ఓ శునకం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన యువకుడి ఇంటిని వెతుక్కుంటూ వెళ్లింది. తన వల్లే చనిపోయాడనుకుందో ఏమో.. అతడి తల్లి దగ్గరకు వెళ్లి బాధపడింది.

కర్ణాటకలో ఓ విచిత్రమైన సన్నివేశం కనిపించింది. ఓ శునకం ప్రవర్తించిన తీరు అందర్నీ ఆశ్చర్యపరిచింది. హెన్నాళి తాలూకా క్యానికెరెకు చెందిన తిప్పేశ్ అనే యువకుడు నవంబర్ 16న తన సోదరిని బస్ స్టాప్‌లో డ్రాప్ చేశాడు. అక్కడి నుంచి ఇంటికి తిరిగి వెళుతండగా.. బైక్‌కు జాగిలం అడ్డుగా వచ్చింది. దాన్ని తప్పించే ప్రయత్నంలో ఆయన కింద పడి గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. అయితే ఆ కుక్క తిప్పేశ్ డెడ్‌బాడీని ఇంటికి తీసుకెళుతుండగా.. ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 8 కిలోమీటర్లు ఫాలో అయ్యింది. అలా ఇంటిని ఆ శునకం వెతుక్కుంటూ వచ్చింది.

ఈ ఘటన జరిగిన మూడు రోజుల తర్వాత ఆ కుక్క నేరుగా తిప్పేశ్ ఇంటిలోకి వచ్చే ప్రయత్నం చేసిందని.. ఇంటి దగ్గర కనిపించడంతో.. మొదట వీధి కుక్క అని భావించి తరిమేశామని మృతుని మేనమామ సందీప్ అంటున్నారు. ఆ శునకం తిప్పేశ్ తల్లి యశోదమ్మ పక్కన కూర్చుని మౌనంగా దుఃఖించిందని చెప్పుకొచ్చారు. దాన్ని అనునయించినా.. విపరీతమైన మూగ బాధను వ్యక్తం చేసిందట. అంతేకాదు ఆ శునకం యశోదమ్మ చేతిలో తలపెట్టి బాధపడిందట. చాలాసేపు అన్ని గదులనూ చూసి, మళ్లీ అది వెళ్లిపోయిందని తెలిపారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోందట. ప్రమాదవశాత్తూ తిప్పేశ్ చనిపోయాడని.. ఆ కుటుంబం బాధలో ఉంది. అదే సమయంలో ఆ శునకం మాత్రం తన వల్ల తిప్పేశ్ చనిపోయా డనివారి ఇంటికి వెళ్లిన ఘటన ఇప్పుడు చ్చనీయాంశమైంది.

## అప్రమత్తమైన భారత్



అంతుచిక్కని న్యుమోనియా గురించి గురువారం డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. ఈ వైరస్ ఉత్తర చైనాలో మొదటిసారి వ్యాప్తిలోకి వచ్చిందని. న్యూమోనియా వంటి లక్షణాలతో బాధితులు ఆస్పత్రుల్లో చేరుతున్నారని తెలిపింది. పెద్ద సంఖ్యలో వైరస్ బారినపడటంతో ఆ ప్రాంతంలో ఆస్పత్రులన్నీ నిండిపోయాయి. ఇప్పటి వరకూ ఇది ఏ వ్యాధి అనేది గుర్తించలేదు. చైనా సీడీసీ డేటా ప్రకారం అక్టోబరు నుంచి ఇన్‌ఫ్లూయెంజా పాజిటివిటీ రేటు పెరుగుతుంది. కొత్తరకం న్యూమోనియా బాధితుల్లో కరోనా మాదిరి లక్షణాలే ఉన్నాయి. చైనా ఉత్తర ప్రాంతంలో పిల్లల్లో కొత్తరకం న్యూమోనియా వ్యాప్తి చెందుతుందనే వార్త యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోం ది. ఇది, మరో కరోనా మహమ్మారిగా మారుతుందేమోనని భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో పొరుగున ఉన్న భారత్ కూడా అప్రమత్తమైంది. కేసులు, శ్వాసకోశ వ్యాధుల వ్యాప్తి నిశితంగా పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అక్కడ వ్యాప్తిచెందుతున్న ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా కేసుల నుంచి భారతదేశానికి ముప్పు తక్కువగా ఉందని పేర్కొంది. 'ప్రస్తుత పరిస్థితుల నుంచి ఉద్భవించే ఎలాంటి అత్యవసర పరిస్థితికైనా భారతదేశం సిద్ధంగా ఉంది' అని ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. 'పిల్లలలో శ్వాసకోశ అనారోగ్యానికి సాధారణ కారణాలేనని, అసాధారణమైన వ్యాధికారక లేదా ఏదైనా ఊహించని క్లినికల్ కారణాలు గుర్తించలేదు' అని తెలిపింది. 'ఇప్పటి వరకూ డబ్ల్యూహెచ్ఓ ప్రమాద నివేదిక అంచనా ప్రకారం మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందే ముప్పు, మరణాల రేటు తక్కువ సూచిస్తుంది. మానవ, పశుసంవర్థక, వన్యప్రాణుల విభాగాల మధ్య పర్యవేక్షణను బలోపేతం చేయడం, సమన్వయాన్ని మెరుగుపరచడం అవసరం అని గుర్తించింది. భారతదేశం ఎలాంటి ప్రజారోగ్య అవసరానికైనా సిద్ధంగా ఉంది' అని ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది.

## భారీగా తగ్గనున్న వ్యాధుల చికిత్స ఖర్చు..

కొన్ని అరుదైన వ్యాధులకు అయ్యే చికిత్స ఖర్చులు భారీగా తగ్గాయి. దేశీయంగా తయారవుతుండటంతో ఇప్పుడు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే భారం తగ్గిపోయింది. దీంతో కోట్లల్లో ఉన్న క్యాప్సుల్స్ ఇక్కడ దేశీయంగా లక్షల్లోనే లభ్యమవుతుండటం గమనార్హం. అవేంటో చూద్దాం. ఔషధాల తయారీలో భారత్ అరుదైన ఘనత సాధించింది. ప్రభుత్వ సంస్థల సాయంతో భారతీయ ఔషధ కంపెనీలు ఏడాది వ్యవధిలోనే నాలుగు అరుదైన వ్యాధులకు మందులు తయారు చేశాయి. దీంతో ఆ అరుదైన వ్యాధుల్ని నయం చేయించుకునేందుకు అయ్యే ఖర్చు దాదాపు 100 రెట్లు తగ్గనున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు చూస్తే టైరోసినిమియా టైప్ 1 ట్రీట్‌మెంట్‌కు ఏడాదికి అయ్యే ఖరీదు రూ. 2.2 కోట్ల నుంచి రూ. 6.5 కోట్ల వరకు అవుతుంది. ఇప్పుడు అదే రూ. 2.5 లక్షలకు చేరింది. దేశీయంగా ఈ క్యాప్సుల్స్ ఇంత రేటుకే లభిస్తుండటం విశేషం. ఈ అనారోగ్య సమస్యకు సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే.. పదేళ్ల వయసులోపు పిల్లలు ఈ రోగంతో మరణిస్తారు.

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా?

ఇతర అరుదైన వ్యాధుల్లో.. గౌచర్స్ వ్యాధి ఒకటి. ఈ అనారోగ్య సమస్య వస్తే.. రక్తాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు, ఇన్‌ఫెక్షన్లతో పోరాడేందుకు తోడ్పడే ప్లీహం పరిమాణం పెరిగేలా చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు పడిపోవడంతో పాటు ఇతర అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. విల్సన్స్ వ్యాధి.. శరీరంలోని ఎర్ర రక్త కణాలు, నరాల కణాల్ని నిర్మించడంలో, రోగనిరోధక వ్యవస్థను సక్రమంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే రాగి తగ్గుతుంది. మెదడు పని తీరుపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇంకా డ్రావెట్/లెనాక్స్ గాస్టాట్ సిండ్రోమ్ వల్ల బాధితులు కోమాలోకి వెళ్లే ప్రమాదముంది.

కోట్ల నుంచి లక్షలకు తగ్గిన ధరలు.. ప్రమాదకరమైన ఎలిగ్లుస్టాట్ క్యాప్సుల్స్‌తో గౌచర్స్ వ్యాధికి అయ్యే ఖర్చు ఏడాదికి రూ. 1.8 నుంచి 3.6 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పుడు ఇది రూ. 3.6 లక్షలకు తగ్గింది. విల్సన్స్ వ్యాధికి వాడే ట్రియంటైన్ క్యాప్సుల్స్‌తో ఏడాదికి రూ. 2.2 కోట్ల నుంచి రూ. 2.2 లక్షలకు, డ్రావెట్‌కు కన్నబిడియోల్ సిరప్ ఖరీదు రూ. 7 లక్షల నుంచి రూ. 34 లక్షల వరకు అయ్యే సిరప్ ఇప్పుడు లక్ష నుంచి రూ. 5 లక్షల్లోపు అందుబాటులో ఉంది. మన దేశంలో పలు అంచనాల ప్రకారం.. 8.4 కోట్ల నుంచి 10 కోట్ల మంది వరకు అరుదైన అనారోగ్య సమస్యల బారినపడ్డారు. వీటిల్లో దాదాపు 80 శాతం జన్యుపరమైనవి.. చిన్నవయసులోనే లక్షణాలు కనిపిస్తాయి.

## గత్తర రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, వైకాపా!



తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెంట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పుటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇంలాటి హెచ్చరికలే చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పానలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పారల్మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు.